TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 87 | గురువారం 30 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం



### అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

### అభ్యర్థుల ప్రయోజనాలను కాపాడడమే బిల్లు లక్ష్యం

### పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష

### రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లు

పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చర్చల అనంతరం బిల్లును మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. బిల్లులో మార్పులు చేయాలంటూ విపక్షాలు ప్రతిపాదించిన సవరణలను తిరస్కరించింది.

వార్త 2లో





'విద్యార్థుల నిరసనపై

## కేంద్రం మూర్ఖంగా వ్యవహరించింది'..

లోక్‌సభలో యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బిల్లుపై మాట్లాడుతూ.. పేపర్ లీక్‌పై ఏం జరిగిందో తెలుసుకోవాలంటే బీజేపీ నేతలు, వారి పిల్లలను అడగాలంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదని.. భావ వ్యక్తీకరణ అని పేర్కొన్నారు. విద్యార్థులు శాంతి యుతంగా ఆందోళన చేశారని తెలిపారు. విద్యార్థుల ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు.విద్యార్థుల ఆందోళనను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు గౌరవించాలని రాహుల్ పిలుపునిచ్చారు.

2



2

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై

## కేసును మూసేసిన సుప్రీంకోర్టు

బొగ్గు గనుల కేటాయింపు కేసులో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ఉన్న క్రిమినల్ కేసును, ఆయనకు జారీ చేసిన సమన్ల ఉత్తర్వును దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రద్దు చేసింది. ప్రత్యేక కోర్టు గతంలో జారీ చేసిన సమన్ల ఉత్తర్వులను కొట్టివేస్తూ కేసును శాశ్వతంగా క్లోజ్ చేసింది.



2

## రైతు నేత రాకేశ్ టికాయత్‌తో సీజేపీ నేత అశుతోష్ భేటీ.. సమష్టి పోరాటానికి ప్రయత్నాలు

రైతులు, విద్యార్థులు కలిసి మోదీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ఉమ్మడి పోరాటానికి సిద్ధమవుతున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ప్రకటించింది. ఇందుకోసం రైతులు, విద్యార్థులు, యువతతో కూడిన సంయుక్త వేదిక ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు వెల్లడించింది.

బంగాళాఖాతంలో

## మునిగిన వాళ్లే హైడ్రాను ముంచుతామంటారా?'..

హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తామంటే అర్థం లేదంటూ సెటైర్ విసిరారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ 30 శాతం లోటు వర్ష పాతం నమోదైందని తెలిపారు. 150 ఏళ్ల నుంచి చూడని ప్రకృతి వైపరీత్యం వచ్చిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా తీవ్ర ఎల్‌నినో ప్రభావం ఉంటుందని చెప్పుకొచ్చారు.



2



## 'వందేమాతరం' సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం..

వార్త 2లో

'సర్' ప్రక్రియను

## వేగవంతం చేయాలి: భట్టి విక్రమార్క



2

ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియను కాంగ్రెస్ బీఎల్ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు.



2

## హైడ్రాపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు

హైడ్రాపై తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

### అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు
### అభ్యర్థుల ప్రయోజనాలను కాపాడడమే బిల్లు లక్ష్యం
### పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష
### రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి



పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చర్చల అనంతరం బిల్లును మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. బిల్లులో మార్పులు చేయాలంటూ విపక్షాలు ప్రతిపాదించిన సవరణలను తిరస్కరించింది. పశ్నపత్రాల లీకేజీ, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, అభ్యర్థుల ప్రయోజనాలను కాపాడడమే బిల్లు లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. ఈ యాంటీ పేపర్ లీక్ బిల్లు ఆమోదం అనంతరం లోక్‌సభ సమావేశాలను స్పీకర్ ఓం బిర్లా గురువారానికి వాయిదా వేశారు. కాగా పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లును రూపొందించారు. ఇదివరకు 3–5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా ఉండేది. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5–10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది.

## ‘విద్యార్థుల నిరసనపై కేంద్రం మూర్ఖంగా వ్యవహరించింది’.. లోక్‌సభలో రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

లోక్‌సభలో యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బిల్లుపై మాట్లాడుతూ.. పేపర్ లీక్‌పై ఏం జరిగిందో తెలుసుకోవాలంటే బీజేపీ నేతలు, వారి పిల్లలను అడగాలంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదని.. భావ వ్యక్తీకరణ అని పేర్కొన్నారు. విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేశారని తెలిపారు. విద్యార్థుల ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు.విద్యార్థుల ఆందోళనను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు గౌరవించాలని రాహుల్ పిలుపునిచ్చారు. తీవ్ర వేదన తర్వాతే విద్యార్థులు ఆందోళన చేశారని.. కానీ వారి నిరసనను కేంద్రం అర్థం చేసుకోలేదని విమర్శించారు. వారి ఆవేదనను పట్టించుకోలేదనే విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని వివరించారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేసి, హింసించారని మండిపడ్డారు. పేపర్ లీక్ వార్తతో విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారని.. వారి ఆవేదనను అర్థం చేసుకున్నందునే వారి పక్షాన మాట్లాడుతునట్లు రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు.

### రాహుల్ ప్రసంగంపై బీజేపీ ఎంపీల అభ్యంతరం..

లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. విద్యార్థుల ఆందోళన అంశంపై సభలో ప్రసంగించిన ఆయన.. ఆర్ఎస్ఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపయోగించిన ఓ పదం వివాదాస్పదంగా మారింది. దీనిపై అధికార పక్ష ఎంపీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సభలో నిరసన తెలిపారు. రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహించారు. రాహుల్ తన భాషను మార్చుకోవాలని కిరణ్ రిజిజు అన్నారు. విద్యార్థుల పేరుతో అన్‌పార్లమెంటరీ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. దీంతో ప్రతిపక్ష నేత వ్యాఖ్యలను స్పీకర్ రికార్డుల నుంచి తొలగించారు.

### కావాలనే నా ప్రసంగాన్ని అడ్డుకున్నారు: రాహుల్

బీజేపీ ఎంపీల వ్యాఖ్యలపై రాహుల్ మాట్లాడుతూ.. ‘నేను ఎంపీలను విమర్శించలేదు. బీజేపీ ఎంపీలు కావాలనే నా ప్రసంగాన్ని అడ్డుకుంటున్నారు. సభలో కేవలం బీజేపీ ఎంపీలే మాట్లాడాలనడం సరికాదు’ అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై కేసును మూసేసిన సుప్రీంకోర్టు

ఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

బొగ్గు గనుల కేటాయింపు కేసులో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ఉన్న క్రిమినల్ కేసును, ఆయనకు జారీ చేసిన సమన్ల ఉత్తర్వును దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రద్దు చేసింది. ప్రత్యేక కోర్టు గతంలో జారీ చేసిన సమన్ల ఉత్తర్వులను కొట్టివేస్తూ కేసును శాశ్వతంగా క్లోజ్ చేసింది.చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌తో పాటు ఇతరులకు విచారణ సంస్థ క్లీన్ చిట్ ఇస్తూ సమర్పించిన క్లోజర్ నివేదికలను సుప్రీంకోర్టు ఆమోదించింది. సీబీఐ దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టులను తోసిపుచ్చి, ట్రయల్ కోర్టు మన్మోహన్ సింగ్‌కు సమన్లు జారీ చేయాల్సిన అవసరం లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది.‘విచారణ సంస్థల నివేదికల స్వీకరణపై ఈ కోర్టు గతంలో వెలువరించిన మార్గదర్శకాల ఆధారంగా చూస్తే, సీబీఐ అందించిన క్లోజర్ రిపోర్టులను తోసిపుచ్చి స్పెషల్ జడ్జి కేసును విచారణకు స్వీకరించడానికి ఎటువంటి బలమైన కారణం కనిపించడం లేదు. అందుకే మేము ఈ అప్పీల్‌ను అనుమతిస్తూ కేసును క్లోజ్ చేస్తున్నాం’ అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## రైతు నేత రాకేశ్ టికాయత్‌తో సీజేపీ నేత అశుతోష్ భేటీ.. సమష్టి పోరాటానికి ప్రయత్నాలు

ఇంటర్నెట్ డెస్క్:

రైతులు, విద్యార్థులు కలిసి మోదీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ఉమ్మడి పోరాటానికి సిద్ధమవుతున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ప్రకటించింది. ఇందుకోసం రైతులు, విద్యార్థులు, యువతతో కూడిన సంయుక్త వేదిక ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో సీజేపీ ప్రతినిధి అశుతోష్, ఇతర విద్యార్థి నేతలు మంగళవారం భారతీయ కిసాన్ యూనియన్(బీకేయూ) నాయకుడు రాకేశ్ టికాయత్‌తో పాటు ఇతర రైతు నేతలను కలిశారు.ఈ సమావేశంలో రైతులు, విద్యార్థులు, యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించే అంశంపై చర్చించారు. సమావేశం అనంతరం అశుతోష్ మాట్లాడుతూ.. ‘దేశంలోని రైతులు, విద్యార్థులు, యువత కలిసి మోదీ ప్రభుత్వాన్ని అన్ని వైపుల



నుంచి ప్రశ్నించేలా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నాం’ అని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలన్న తమ డిమాండ్‌కు మద్దతు ఇవ్వాలని సీజేపీ ప్రతినిధులు రాకేశ్ టికాయత్‌ను కోరారు.

## ‘వందేమాతరం’ సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం..

న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి

జాతీయ గేయం ‘వందేమాతరం’ గౌరవాన్ని కాపాడేందుకు ఉద్దేశించిన కీలక బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ నెల 24వ తేదీన ఎగువసభలో ఈ బిల్లును ప్రవేశపెట్టగా.. నేడు (బుధవారం) సుదీర్ఘ చర్చ అనంతరం సభ ఆమోదముద్ర వేసింది. ఇకపై వందేమాతరాన్ని అవమానించినా, లేదా ఎవరైనా ఆలపిస్తున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా ఆటంకం కలిగించినా దాన్ని చట్టప్రకారం తీవ్ర నేరంగా పరిగణించేలా చట్టం చేయనున్నారు.వందేమాతరం బిల్లులో భాగంగా చరిత్రాత్మక ‘ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్ యాక్ట్ – 1971’ (జాతీయ గౌరవానికి భంగం కలిగించే నిరోధక చట్టం)లో కీలక సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం భారత జాతీయ గీతమైన ‘జనగణమన’కు ఎలాంటి చట్టపరమైన రక్షణలు అమల్లో ఉన్నాయో.. అవే అత్యున్నత రక్షణలను జాతీయ గేయమైన వందేమాతరానికి కూడా వర్తింపజేయడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం స్పష్టం చేసింది.

## బంగాళాఖాతంలో మునిగిన వాళ్లే హైడ్రాను ముంచుతామంటారా?’.. కేటీఆర్‌పై తుమ్మల సెటైర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

హైడ్రాపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈరోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రాను బంగాళాఖాతంలో వేస్తామంటే అర్థం లేదంటూ సెటైర్ విసిరారు. వర్షాకాలం వచ్చినా ఇప్పటికీ 30 శాతం లోటు వర్ష పాతం నమోదైందని తెలిపారు. 150 ఏళ్ల నుంచి చూడని ప్రకృతి వైపరీత్యం వచ్చిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో కూడా తీవ్ర



ఎల్‌నినో ప్రభావం ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రకృతి వైపరీత్యాన్ని గ్రామగ్రామాన ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామన్నారు.రైతులు మెట్ట పంటలు వేస్తున్నారని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ వైపు ఎక్కువగా రైతులు మొగ్గుచూపుతున్నారని, ఇది మంచి శుభపరిణామమని అన్నారు. గాంధీ భవన్‌ను దేవాలయంగా భావించి నమ్మకంతో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపిస్తున్నామని తెలిపారు. ఏ పార్టీ నిర్వహించని ముఖాముఖిని కాంగ్రెస్ నిర్వహిస్తోందన్నారు. కలెక్టర్లతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ రిపోర్ట్ అడుగుతున్నామన్నారు. ముఖాముఖి నిర్వహిస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## సాయిబాబ దేవాలయంలో ప్రత్యేక పూజలు.. ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ,అన్వేషనేత్రం :



గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ సాయిబాబ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ శాసన సభ్యులు మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్‌పేట శ్రీ సాయిబాబ స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. తదనంతరం దేవాలయానికి విచ్చేసిన భక్తులకు నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురుపౌర్ణమి ఆధ్యాత్మికత, గురువుల గొప్పతనాన్ని స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ ధర్మబద్ధమైన జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

మిర్యాలగూడ అన్వేషనేత్రం :

ఆపద సమయంలో ఎన్నో ప్రాణాలను కాపాడుతూ 108 ప్రథమ స్థానంలోనే ఉందని దీన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని,ఎలాంటి ప్రమాదం జరిగిన క్షణాల్లోనే సంఘటన స్థలానికి చేరుకుంటూ ఎంతో మంది ప్రాణాలను కాపాడుతూ 108 సిబ్బంది మన్నలను పొందుతున్నారు.బుధవారం రాత్రి 10 గంటల సమయంలో మాడుగుల పల్లి మండలం చర్లగూడెం గ్రామానికి చెందిన రేణుక పురిటి నొప్పులతో బాధపడుతూ రాత్రి సమయంలో 108 ని సంప్రదించగా వారు వెంటనే గ్రామానికి వెళ్లి పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళలు 108 లో నల్లగొండ కు తీసుకెళ్తున్న సమయంలో మార్గమధ్యంలోనే 108 సిబ్బంది ఎలాంటి ప్రమాదం జరగకుండా డెలివరీ చేశారు.తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు ఈఎంటి రమ్య,పైలెట్ శ్రవణ్ తెలిపారు. కుటుంబ సభ్యులు 108 సిబ్బందిని ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రసవం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.







**తుంగతుర్తి నియోజకవర్గం**

ఈరోజు సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం ఊయల వాడ గ్రామం లో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవనికి ముఖ్య అతిధులుగా వెచ్చేసి ప్రారంభం చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు

# ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత రేపటి తరానికి నీటి భరోసా.. సర్పంచ్ పుట్టల సందీప్

### ప్రజలు జల సంరక్షణలో భాగస్వామ్యం కావాలి



**వేములపల్లి,అన్వేషనేత్రం :**

గ్రామంలోని ప్రతి పౌరుడు జల సంరక్షణకు తమవంతుగా కృషి చేయాలి సర్పంచ్ పుట్టల సందీప్ అన్నారు.బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో జలసిరిపై ఏర్పాటు చేసిన గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి ఇంటి నుంచి వచ్చే మురుగు, వ్యర్థ జలాలు భూమిలో ఇంకే విధంగా చూడాలన్నారు. తద్వారా వ్యర్థ జలాలు భూమిలోకి ఇంకి భూగర్భజలాలు పెరుగుతాయన్నారు.వర్షపు నీరు కూడా వృథా కాకుండా నేరుగా భూమిలో ఇంకేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో తోడ్పడుతాయని అన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఉద్యానవన అధికారి షేక్ నసీమా, ఏఈవో షఫీ,వార్డు మెంబర్ హాజీ, మాతంగి సుధీర్, జడ శంకర్, మల్లికంటి నవీన,ఫీల్డ్ అసిస్టెంట్ తులసి, వీవోఏ స్వప్న, పద్మజ అంగన్వాడిలు పద్మ. శోభారాణి, శశికళ, గ్రామస్థులు నాగవెల్లి యాదగిరి, పుట్టల మధు,కుమార్ తదితరులు ఉన్నారు.

# పేదలకు సేవ చేయడమే బాబాకు నిజమైన పూజ.. డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై :29 (అన్వేషనేత్రం):**

పేదలకు సేవ చేయడమే బాబాకు నిజమైన పూజ అని 18 వ వార్డు కౌన్సిలర్, వైద్యులు



ఊర రామ్మూర్తి అన్నారు. బుధవారం గురుపౌర్ణమిని పురస్కరించుకుని వార్డులో షిరిడీ సాయి సేవాశ్రమంలో మాజీ కౌన్సిలర్ మాలోతు కమలచంద్రునాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గురుపౌర్ణమి పర్వదినాన ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. సాయిబాబా చూపిన సన్మార్గంలో పయనిస్తూ, పేదలకు సేవ చేయడమే నిజమైన పూజ అని పేర్కొన్నారు. ముందుగా బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల వెంకన్న, శంకర్ నాయక్, మాలోత్ అఖిల్, శ్రీను, సురేష్, నిఖిల్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# గురుపూర్ణిమ సందర్భంగా గురువులకు ఘన సన్మానం



**డోర్నకల్/ మరిపెడ,అన్వేషనేత్రం జూలై 29 :**

గురుపూర్ణిమ పవిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ షిర్డీ సాయిబాబా దేవస్థానం, మరిపెడ బంగ్లా ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో గురువులకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్, నందిగామ జనార్ధనాచారిలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో గురువు యొక్క విశిష్టతను, సమాజ నిర్మాణంలో గురువులు అందిస్తున్న సేవలను స్మరించుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంపటి లక్ష్మీనారాయణ, ఆలయ వ్యవస్థాపకులు అప్పాల వీర రాఘవులు, సభ్యులు ఉల్లి శ్రీనివాస్, వెంపటి రమేష్, బోనగిరి సత్యనారాయణ, గర్రెపల్లి జానకిరాములు, బోనగిరి సురేష్, మాడ్గుల బాలాజీ, వెంపటి సోమయ్య, కటకం కనకశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సినారె చిత్రపటానికి ఘన నివాళులు

**-సినారె కలానికున్న ప్రత్యేకత శబ్దశక్తి అర్థ యుక్తి**

**-గురు పరంపరకు ఆద్యులు వ్యాసభగవానుడు**

**మిర్యాలగూడ,అన్వేషనేత్రం:**

మిర్యాలగూడ మండల పరిధిలోని జప్తి వీరప్ప గూడెం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల నందు ప్రముఖ కవి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ఆచార్య సింగిరెడ్డి నారాయణరెడ్డి (సినారె)95వ జయంతి కార్యక్రమం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ సినారే తన రచనల ద్వారా తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషిచేశారు. అలాగే ఇప్పటి యువకులకు యువ సాహితీవేత్తలకు వారు రాసిన ఆధునికాంధ్ర కవిత్వం సాంప్రదాయాలు ప్రయోగాలు అన్న సిద్ధాంత గ్రంథం నేటికీ ప్రామాణికంగా ఉండటమే వారి యొక్క ప్రతిభకు నిదర్శనమని, వారి రచనల్లో శబ్దశక్తి,అర్థయుక్తి ఎంతోమంది ని ఆకర్షించిందని, సినీ వినీలాకాశంలో నిలిచిన అభినవ అక్షర కర్ణుడుగా "నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని దగ్గర నుండి నేటి అరుంధతి





సినిమాలోని జేజమ్మ""""పాట వరకు ఎన్నో వందల పాటలను అందించి సినీ కవిగా కీర్తి గడించారని, ప్రపంచ సాహిత్య సమ్మేళనంలో తెలుగు భాష ప్రతినిధిగా పాల్పంచుకున్నారని"""పల్లెపరిమలం నింపుకొని మట్టిని ముద్దాడిన తెలంగాణ తేజం""" కనక వారి సాహిత్య కృషిని నేటి తరం కొనసాగించవలసిన ఆవశ్యకత ఉన్నదని అందుకే నేటి యువకులు, సాహితివేత్తలు వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గురు(వ్యాస) పూర్ణిమ సందర్భంగా అఖిల విద్యా గురుడుగా పేరుగాంచిన వ్యాస మహర్షి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. భారతీయ సాంప్రదాయంలో గురు పరంపరకు,ఆధ్యాత్మికతకు, వేద విభజనకు కారకుడై అఖిల విద్యా గురుడుగా పేరుగాంచిన వేద వ్యాసుని యొక్క పరంపరను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎడవల్లి దామోదర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,మాధవి,శ్రీనివాసరెడ్డి,జల్ రామ్,చంద్రకళ,రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.

# సంతు రావిదాసుకు ఘన నివాళి.. బీజేపీ కార్యాలయంలో దీపోత్సవం

**నల్లగొండ, జులై 29 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం సంతు రావిదాసు జయంతి సందర్భంగా దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతు రావిదాసు చిత్రపటానికి దీపాలు వెలిగించి, ఆయన సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాకి నరసింహ మాట్లాడుతూ సంతు రావిదాసు సమానత్వం, సామాజిక న్యాయం, మానవతా విలువల కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి హాజరయ్యారు. అలాగే ఎస్సీ మోర్చా సీనియర్ నాయకుడు చింత ముత్యాలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, టూ టౌన్ అధ్యక్షుడు మిర్యాల వెంకన్న, నల్గొండ మండల అధ్యక్షుడు అనిల్ కుమార్, జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగళపల్లి కిషన్, అక్కన్నపల్లి బలరాం, జిల్లా సామాజిక మాధ్యమాల కన్వీనర్ శివ, వన్ టౌన్ కన్వీనర్ పెరిక నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి వెంకన్న, తిరందాస్ కనకయ్య, కందుకూరు సుధాకర్, మండల ఉపాధ్యక్షుడు చింతపల్లి వెంకన్న, మండల సీనియర్ నాయకులు పనస సురేష్, చామకూరు మహేష్, ఎస్సీ మోర్చా టౌన్ అధ్యక్షుడు రవికుమార్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి సంతు రావిదాసుకు ఘనంగా నివాళులర్పించారు.



# నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ పూర్తి చేయాలి

### ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :29 ( అన్వేషనేత్రం ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహించబడినటువంటి సర్ ప్రక్రియను అత్యంత వేగవంతంగా నిర్దేశిత గడువు లోపల పూర్తి చేయాలని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మండలంలోని బుధవారం పలు గ్రామాలలో సర్ కార్యక్రమాల్లో సూర్యాపేట 12వ వార్డు పిల్లలమర్రి, లక్ష్మీ తండా, యర్కారం, పిన్నాయిపాలెం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియను, బీఎల్ఓ , బిఎల్ఏ ల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామాల్లో ప్రతి ఓటర్ ను కలిసి విధి విధానాలు తెలియజేసి సర్ ప్రక్రియ పూర్తి అయ్యేవిధంగా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ కౌన్సిలర్ కోడి నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శీతల పండుగ ఉత్సవాలు




**మిర్యాలగూడ, అన్వేషనేత్రం :**

మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్,గణేష్ నగర్ 8వ వార్డులో గిరిజన సాంప్రదాయ శీతల భవానీ పండుగ సతీ భవానీ పూజ వేడుకలను స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఆంగోతు చక్రీ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వర్షాకాలంలో కాలనీవాసులందరూ ఎల్లవేళలా చల్లగా ఉండాలని, ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ గిరిజన సాంప్రదాయ పద్ధతుల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో మహిళలు,యువకులు ఉత్సాహంగా



పాల్గొని శీతల భవానీ అమ్మవారికి బోనాలు,నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు కౌన్సిలర్ చక్రీ నాయక్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతికి నిలువెత్తు ప్రతీక అయిన ఈ పండుగను కాలనీ ప్రజలందరి సంక్షేమం కోసం నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు రామావత్ కమల్య నాయక్,శంకర్ నాయక్,జగన్,భాస్కర్, చిన్న బాలు,డకనా,ఎమ్.హరి,దశరథ,మధు,అ నిల్,హపి,నరేందర్,హరి,ఎమ్.జగన్,రాజా,బిక్షపతి ,చిన్న రాయుడు,పెద్దబాలు,చక్రి యువసేన,బిఎల్ ఆర్ బ్రదర్,వార్డు పాల్గొన్నారు.



అన్వేషణ నేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# మోడీ జీ.. ఇది జెన్ జీ!




ప్రస్తుతానికి పరిస్థితి సద్దుమణిగింది. రెండు మాసాలుగా ఈ దేశ విద్యార్థి యువజనులు చేస్తున్న ఆందోళనకు ఎట్టకేలకు కేంద్రప్రభుత్వం తలవంచక తప్పలేదు. ఆ మేరకు శనివారంనాడు కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దేశంలో పరీక్షా పత్రాల లీకేజీకి, విద్యావ్యవస్థలో జరుగుతున్న అవకతవకలు, ఏర్పడి ఉన్న గందరగోళానికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా సమర్పించారు. ఇది భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పుణ్యమా అని ఏర్పడిన కాక్రోచ్ జనతా పార్టీ సాధించిన తొలి విజయం. ఈ పార్టీ దేశంలో రాజకీయాల్ని సరి చేయడానికో, అధికారంలోకి వచ్చి దేశ పరిస్థితులను చక్కదిద్దడానికో ఏర్పడింది కాదు. ఈ దేశంలోని విద్యార్థులు, యువకులు సరైన విద్య అందక, ఉపాధి అవకాశాలు లేక కొట్టుమిట్టాడుతున్న స్థితిలో వారిని అవమానించే విధంగా దేశ ప్రధాన న్యాయమూర్తి వారిని ఉద్దేశించి బొద్దింకలు, పరాన్నజీవులు అని చేసిన వ్యాఖ్యల పర్యవసానంగా ఒక వ్యంగ్య వ్యక్తీకరణగా ఏర్పడింది కాక్రోచ్ జనతా పార్టీ. అది ఇంతింతై వటుడింతై అన్నచందంగా ఏర్పడిన కొద్ది మాసాల్లోనే ఈ దేశంలో ఇక మాకు తిరుగులేదు అంటూ మూడవసారి అధికారంలోకి వచ్చిన కారణంగా అతి విశ్వాసంలో పడిన కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేట్టు చేసి భారత ప్రజాస్వామ్యం ఎంత బలమైనదో స్పష్టం చేసింది. తప్పులు జరగకుండా చూడటానికి. వీళ్ళు ప్రజలకోసం పనిచేసే ధర్మకర్తలు. ఎక్కడైనా తప్పులు జరిగితే ప్రజలు అడిగేదాకా ఆగకుండా వాటిని సరి చేసుకోవలసిన బాధ్యతగలవారు. అంతేగాని అధికారంలో ఉన్నాం కాబట్టి మేము ఏం చేయడానికైనా ప్రజలు మాకు ఓటు ద్వారా ఆమోదముద్ర వేశారని అనుకుంటే పప్పులో కాలేసినట్టే. తన శాఖలో తప్పులు జరిగితే తాను ప్రత్యక్షంగా బాధ్యుడు కాకపోయినా పదవికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయడం స్వతంత్ర భారతదేశంలో కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కేవలం 9 సంవత్సరాలలో 1956లో అప్పటి రైల్వే శాఖ మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి తన తప్పు లేకపోయినా ఒక రైలు ప్రమాదంలో 150 మంది మరణించినందుకు నైతిక బాధ్యత వహిస్తూ స్వచ్ఛందంగా పదవికి రాజీనామా చేసిన విషయం గుర్తు చేసుకోవాలి. ఆ తర్వాత కూడా ఇటువంటి సందర్భాలు కొన్ని మనం చూసాం. 1958లో అప్పటి ఆర్థికమంత్రి టిటి కృష్ణమాచారి ప్రజల నుండి, రాజకీయ పక్షాలనుండి వచ్చిన ఒత్తిడి కారణంగా ముద్రా స్కాండల్ అనే ఒక బీమా పెట్టుబడుల కుంభకోణానికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేశారు. 1962లో భారత్- చైనా యుద్ధకాలంలో భారతదేశపు సైనిక సన్నద్ధత మీద వచ్చిన విమర్శల కారణంగా ఆనాటి రక్షణ మంత్రి వికె కృష్ణ మీనన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేశారు. తర్వాత కాలంలో ముంబై ఉగ్రవాద దాడుల నేపథ్యంలో 2008లో కేంద్ర హోం మంత్రిగా ఉన్న శివరాజ్ పాటిల్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అలాగే 1992లో మాధవరావు సింధియా, 1999లో నితీష్ కుమార్, 2017లో సురేష్ ప్రభు ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలకు నైతిక బాధ్యత వహిస్తూ స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. 2018లో ప్రముఖ సంపాదకుడు, ఎన్ డీఏ ప్రభుత్వంలో విదేశీ వ్యవహారాల మంత్రిగా ఉన్న ఎంజే అక్బర్ కూడా మరో భిన్నమయిన కారణం వల్ల రాజీనామా చెయ్యక తప్పలేదు. 'మీ టూ' ఉద్యమం ఉధృతంగా సాగుతున్న కాలంలో లైంగిక వేధింపుల ఆరోపణల కారణంగా ఆయన ఈ రాజీనామా చేసారు. ఇలా రాజీనామాలు చేసిన వాళ్లంతా వ్యక్తిగతంగా తప్పులు చేశారని, అవినీతిపరులని అనుకోవాల్సిన పనిలేదు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజుజు కానీ, ప్రభుత్వానికి బాకాగా మారిన ఒక వర్గం గోదీ మీడియా కానీ ప్రారంభించిన స్తోత్రపాఠాలు విన్నాక ఈ సంఘటనలన్నీ గుర్తు చేయాల్సి వచ్చింది. యువతలో అసంతృప్తి ప్రజలు తమను ఎన్నుకొని పరిపాలించమని జీతభత్యాలు ఇచ్చి నియమించుకున్నప్పుడు ఆ ఉద్యోగం సక్రమంగా చేయలేనివారు స్వచ్ఛందంగా తొలగిపోవాలి. కాదు కూడదని భీష్మించుకు కూర్చుంటే కాక్రోచ్ లు జంతర్ మంతర్ దగ్గర చేసిన ఆందోళన.. దేశం నలుమూలలా స్ఫూర్తిగా నిలిచి యువతను, విద్యార్థి లోకాన్ని రోడ్ల మీదకు తెచ్చి ఈ పరిస్థితి కల్పిస్తుంది. ఆందోళనకారులు అడిగింది కేవలం జవాబుదారీతనం మాత్రమే. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను మహానుభావుడు లాల్ బహదూర్ శాస్త్రి రాజీనామాతో పోల్చడం ఎంతమాత్రం సమంజసం కాదు. తాను ప్రత్యక్షంగా బాధ్యుడు కాకపోయినా అంతమంది మరణం మనోవేదన కలిగించి ఎవరూ అడగకుండానే శాస్త్రి రాజీనామా చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ దగ్గరికి వచ్చేసరికి ఢిల్లీ పీఠం కదిలే దిశగా భయంకరమైన ప్రకంపనలు ఏర్పడి అసలుకే ఎసరు వచ్చేట్టు ఉందన్న సూచనలు స్పష్టంగా కనిపించాక కానీ రాజీనామా చేయలేదు. 2017లో లలిత్ మోడీ వ్యవహారం సందర్భంగా కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ చేసిన ప్రకటనను గుర్తు చేసుకోవాలి. 'డిమాండ్ చేయగానే మంత్రులచేత రాజీనామాలు చేయించడానికి ఇది యూపీఏ ప్రభుత్వం కాదు.. ఎన్ డి ఏ. ప్రతిపక్షాలు డిమాండ్ చేసినంత మాత్రాన మంత్రులతో రాజీనామా చేయించడం, తీసేయడం జరగదు. అవకతవకలు, అక్రమాలు జరిగితే దర్యాప్తు చేయిస్తాం అంతే' అన్నారాయన ఆ రోజుల్లో. ట్విట్టర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా ఆందోళనకారులను 'మిత్రులారా' అని సంబోధిస్తూ వారిని సముదాయించడం కోసం చివరి ప్రయత్నంగా పెట్టిన రెండు వీడియోలు చూసినప్పుడే ప్రభుత్వం ఆందోళనలో పడిందన్న విషయం అర్థమైంది. కారణంగా మనోవేదనతో మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించడం జాప్యం లేకుండా చేస్తే మంచిది.

## బాలికల భద్రతే ధ్యేయం.. 'పోలీస్ అక్క'తో చైతన్యం

**నల్లగొండ, జూలై 29 (అన్వేషణ నేత్రం ప్రతినిధి):**

మహిళలు, బాలికల భద్రతే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ చేపట్టిన 'పోలీస్ అక్క' అవగాహన కార్యక్రమం బుధవారం నల్లగొండ పట్టణంలోని గౌతమి పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు పోలీసు అధికారి (అడిషనల్ ఎస్పీ) రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు, బాలికల రక్షణకు తెలంగాణ పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఆయన తెలిపారు. వేధింపులు, అసభ్య ప్రవర్తన, ఈవ్‌టీజింగ్, వెంటాడడం (స్టాకింగ్), సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, బెదిరింపులు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను లేదా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, ఒకసారి వినియోగించే రహస్య సంఖ్యలు (ఓటీపీలు), బ్యాంకు ఖాతా వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద ఘటనలు ఎదురైతే






వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సత్ప్రవర్తన అలవర్చుకోవాలని, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ మహిళల పట్ల గౌరవభావంతో వ్యవహరించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం షీ టీం అధికారులు మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న సేవలు, అత్యవసర సహాయ సంఖ్యలు, భరోసా కేంద్రాల సేవలు, సైబర్ మోసాల నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ మంజుల, భరోసా కేంద్రం ఎస్ఐ అమ్రీన్, గ్రామీణ ఎస్ఐ శివకుమార్, షీ టీం ఎస్ఐ గౌస్, పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం % ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం % ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఏఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




అన్వేషణ నేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

## సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :29 ( అన్వేషనేత్రం):**

జిల్లా కేంద్రంలో గురు పౌర్ణమిని పురస్కరించుకుని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, సాయి బాబా దేవాలయం లో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదితతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జీవితాల్లో గురువు స్థానం కీలకమని అజ్ఞానమని చీకటిని పారద్రోలి జ్ఞానాన్ని ప్రసరింపజేసేది గురువని జ్ఞానానికి నిజమైన మార్గదర్శి గురువేనని పేర్కొన్నారు. గురువులు అందించే బోధనలు, మార్గదర్శకత్వం కేవలం వ్యక్తిగత వికాసానికే కాక సమాజ అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడతాయన్నారు. సాయిబాబా చూపిన సత్యం, దయ, కరుణ, అనుసరణీయమన్నారు.ప్రతి



ఒక్కరూ గురువులను గౌరవిస్తూ, వారు చూపిన సన్మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. సాయిబాబా ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని, పాడిపంటలు, వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు కొణతం రాజేష్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, షేక్ జహీర్, గుణగంటి హేమ సతీష్, కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా,ధరావత్ వీరన్న నాయక్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, సాయిబాబా దేవాలయం సెక్రటరీ మిరియాల సుధాకర్, ట్రెజరర్ పోతుగంటి మల్లికార్జున్, వెంపటి ప్రభాకర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెలిదే శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగెల్లి అరుణ్ కుమార్, నరేష్ పిళ్లే, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సాయిబాబాను దర్శించుకున్న వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్







నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా పట్టణం

ఈ రోజు 29-07-2026 న గురు పౌర్ణమి సందర్భంగా హాలియా పట్టణం సాగర్ రోడ్డులోని సద్గురు సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ గారు అనంతరం ఆలయ కమిటీ వారు పట్టు వస్త్రముతో ఘనంగా సత్కరించి స్వామి వారి ప్రతిమను అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గురు పౌర్ణమి నాడు సద్గురు సాయిబాబా వారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలమని సాయిబాబా వారి ఆశీస్సులు హాలియా మరియు పరిసర ప్రాంత ప్రజల అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. వారితోపాటు నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి గారు, ఆలయ చైర్మన్ తేలపోలు శేఖర్ గుప్తా గారు, ఆలయ ధర్మకర్త మిట్టపల్లి శివకుమార్ గారు, ఐదవ వార్డు కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి ముఖ్య సలహాదారు కరణసాగర్ గారు, ఆలయ ప్రధాన కార్యదర్శి
సక్రు నాయక్ గారు, సంతోష్, సురేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.





తుంగతుర్తి నియోజకవర్గం

ఈరోజు నాగారం మండలం సూర్యాపేట జిల్లా నాగారం బంగ్లా గ్రామం లో గుంత కండ్ల ధనలక్ష్మి -వేణుగోపాల్ రెడ్డి గార్ల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కు ముఖ్య అతిధులుగా వెచ్చేసి వారి కుటుంబ సభ్యులకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం చేసిన, తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు



# దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం (దేవులపల్లి రామానుజరావు కళామందిరం) వేదికగా భావోద్వేగభరితంగా సాగిన కార్యక్రమం
48 మంది ఉద్యోగులకు గ్రేడ్ 3 ఈవోలుగా, ఇద్దరికి గ్రేడ్ 2, ఒకరికి గ్రేడ్ 1 ఈవోలుగా పదోన్నతి15 మంది అర్హులైన అర్చకులకు /వారి కుటుంబ సభ్యులకు పదవీ విరమణ, డెత్ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు చేస్తూ ఉత్తర్వుల అందజేతమంత్రి కొండా సురేఖ గారి సారథ్యంలో ఇప్పటికే గ్రేడ్ 1, గ్రేడ్ 2, గ్రేడ్ 3 ఈవోలుగా 168 మందికి ఉత్తర్వులు అందజేసిన దేవాదాయశాఖకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పనితీరుకు దేవాదాయ శాఖ పనితీరే నిదర్శనమన్న మంత్రి సురేఖఉద్యోగుల హక్కులను కాపాడటంలో, వారికి దక్కాల్సిన ప్రయోజనాలను అందించడంలో ఎప్పుడూ ముందుంటామన్న మంత్రి సురేఖముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా కార్యాచరణను అమలుచేస్తున్నామని స్పష్టీకరణదేవాదాయశాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన





ఉద్యోగులకు ఇక నుంచి స్వాతంత్ర్యదినోత్సవం లేదా గణతంత్ర దినోత్సవాల సందర్భంగా అవార్డులు, రివార్డులు అందించేలా కార్యాచరణను రూపొందించాలని దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావును ఆదేశించిన మంత్రిమంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,



డైరక్టర్ హనుమంతరావు లపై ఉద్యోగుల ప్రశంసల జల్లుదేవాదాయశాఖ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, అర్చకుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను అమలుచేస్తున్నామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు తెలిపారు. ఈ రోజు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్(ఆడిటోరియం (దేవులపల్లి రామానుజరావు కళామందిరం) వేదికగా జరిగిన ఉద్యోగుల పదోన్నతుల కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరిలో 48 మంది ఉద్యోగులు గ్రేడ్ 3 ఈవోలుగా, ఇద్దరు గ్రేడ్ 2 ఈవోలుగా, ఒకరు గ్రేడ్ 1 ఈవోలుగా మంత్రి సురేఖ గారి చేతులు మీదుగా పదోన్నతుల ఉత్తర్వులను అందుకున్నారు. వీరితో పాటు అర్చక సంక్షేమ నిధి ద్వారా అర్హులైన 15 మంది అర్చకులకు (వారి కటుంబ సభ్యులు) పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు ఉత్వర్వులను మంత్రి సురేఖ గారు అందించారు.



ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావు, రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ (రా×గూ) డైరక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, ఆర్జెసి రామకృష్ణారావు, డిప్యూటి కమిషనర్ వినోద్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, శ్రీనివాస్, ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, టెంపుల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవాళ గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతులు అందుకున్నవారితో కలిపి, గతంలో గ్రేడ్ 1, గ్రేడ్ 2 కేటగిరీల్లోనూ పదోన్నతులు ఇవ్వడం ద్వారా మొత్తం 168 మంది ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారులుగా పదోన్నతి కల్పించి, ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. సరిగ్గా పది రోజుల క్రితం రవీంద్రభారతి వేదికగా వేదపండితులు, అర్చకులు, పరిచారకులు, డోలు, సన్నాయి కళాకారులు తదితర 191 ధార్మిక నియామక ఉత్తర్వులు అందజేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతో పాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచి అర్చక కుటుంబాలకు మరింత భరోసా కల్పించామని మంత్రి తెలిపారు. సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని, గోదావరి పుష్కరాలు (2027), కృష్ణ పుష్కరాలు (2028) కోసం ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పుష్కరాలు అంటే తెలంగాణ అనే స్థాయిలో రానున్న పుష్కరాలు చేపడతామని మంత్రి సురేఖ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో దేవాదాయ శాఖలో సంస్కరణల యుగానికి శ్రీకారం చుట్టామని, నియామకాలు, పదోన్నతులు, ఉద్యోగుల సంక్షేమం, భక్తులకు మెరుగైన సేవలు, ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేస్తూ, దేవాదాయశాఖను మరో స్థాయిలో నిలబెట్టేలా కార్యక్రమాలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దశాబ్దాల నిరీక్షణకు తెరపడడంతో ఈవోలుగా పదోన్నతులు అందుకున్న ఉద్యోగులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ ఉద్యోగ జీవితంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన గుర్తింపు లభించడంతో వారంతా మంత్రి కొండా సురేఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.









# గురుపౌర్ణిమ వేడుకల్లో మేయర్ దంపతులు.. అన్నదాన కార్యక్రమం ప్రారంభం





**నల్లగొండ, జులై 29(అన్వేషనేత్రం ప్రతినిధి ):**

గురుపౌర్ణిమ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని సాయి నగర్ కాలనీలో,ముషంపల్లి రోడ్డులోని సాయిబాబా దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువుల ఆశీస్సులు సమాజ అభ్యున్నతికి మార్గదర్శకమని, సర్వ మానవాళికి అమూల్యమైన జ్ఞాన సంపదను అందించిన మహర్షి వ్యాసుడి జయంతిని పురస్కరించుకుని గురుపౌర్ణిమను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు మేయర్ పేర్కొన్నారు. అనంతరం మేయర్ బుర్రి చైతన్య-శ్రీనివాసరెడ్డి, దంపతులు కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు స్వర్ణ దామోదర్‌రెడ్డి,సాయిబాబా మందిర బుర్రి భూపతిరెడ్డి చైర్మన్,గౌర్రె సుదర్శన్‌రెడ్డి వైస్ చైర్మన్,సిరిగిరి శ్రీనివాస్‌రెడ్డి కార్యనిర్వహణ అధ్యక్షుడు,యర్రబెల్లి కోఠిరెడ్డి ప్రధాన కార్యదర్శి,జాలిపర్తి నాగేశ్వరరావు,గుండగోని పరమేష్, మాదగోని రాములు సంయుక్త కార్యదర్శులు,చందా జగదీశ్వర్ నిర్వహణ కార్యదర్శి, బుర్రి వెంకట్‌రెడ్డి కోశాధికారి, కట్టా దశరథరెడ్డి,మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు. వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన గురుపౌర్ణిమ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు.



ఈరోజు తొర్రూరు పట్టణ వాస్తవ్యులు మా గురువుగారైన శ్రీ యాదగిరిచార్యులు గారు నూతన గృహం నిర్మాణ పనులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన తొర్రూర్ మాజీ ప్రథమ పౌరులు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు, చాపల బాపు రెడ్డి గారు మరియు దొంగరి శంకర్ గారు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నకిరేకల్‌లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ప్రత్యేక పూజలు





నిర్వహించారు. సాయిబాబాను దర్శించుకుని,వేదమంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం గారు మాట్లాడుతూ, గురుపౌర్ణమి భారతీయ సంస్కృతిలో గురువులకు అత్యున్నత స్థానం కల్పించే పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు.షిర్డీ సాయిబాబా బోధించిన మానవత్వం, సేవాభావం, సత్యం, సహనం వంటి విలువలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని ఆయన సూచించారు. సమాజంలో ప్రేమ, సోదరభావం, సేవా స్ఫూర్తి మరింత పెంపొందాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నకిరేకల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని సాయిబాబా ఆశీస్సులు కోరుతూ ప్రార్థనలు చేసినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు.







నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 04వ వార్డుకి చెందిన మాందాసు నాగమణి గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..







**నకిరేకల్**

నకిరేకల్ మున్సిపాలిటీ బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదిత స్థలం, మౌలిక వసతులు, విద్యార్థులకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై అధికారులతో ఎమ్మెల్యే గారు చర్చించి పలు సూచనలు చేశారు.నకిరేకల్ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ పబ్లిక్ స్కూల్‌ను చేపట్టిందని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ స్కూల్ ద్వారా నకిరేకల్ ప్రాంత విద్యార్థులకు ఆధునిక విద్యా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.విద్యారంగ అభివృద్ధికి ఈ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



**నకిరేకల్**



రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదు ఆరు వార్డులకు చెందిన మహిళలకు చీరల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ, మహిళల సంక్షేమం మరియు ఆర్థిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ప్రతి అర్హ మహిళకు ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు గౌరవప్రదంగా చీరలు అందజేయడం సంతోషకరమని పేర్కొన్నారు.చీరలు అందుకున్న మహిళలు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ఇన్‌చార్జీలు, మహిళలు, కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్

హైదరాబాద్, జులై 28 : రాబోయే రెండు, మూడు రోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని కేంద్ర వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు, వ్యవసాయ ప్రత్యామ్నాయ ప్రణాళిక, వనమహోత్సవం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్.పీ లతో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఐదు, ఆరు జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదు కాగా 26 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందన్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యామ్నాయ ప్రణాళికలో భాగంగా జిల్లాల్లో విత్తన మేళాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల విషయంలో ఏవిధమైన సహాయం కావాలన్నా అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని సిఎస్ తెలిపారు.

కాగా, రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో విస్తృత స్థాయిలో కురుస్తాయన్న భారత వాతావరణ శాఖ (×వీణ) తాజా సూచనల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు.ప్రధానంగా, వివిధ శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు. భద్రాచలం, ములుగు, నిర్మల్ జిల్లాలలో చీణ=ఖీ బృందాలను అందుబాటులో ఉంచామన్నారు. హైదరాబాద్, ఇతర ప్రధాన కేంద్రాల్లో ఉన్న చీణ=ఖీ బృందాలను కూడా అవసరం ఉన్న చోటుకు తరలిస్తామన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, కార్యదర్శులు దాసరి హరిచందన, సురేంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.









# గురుపౌర్ణిమ వేడుకల్లో పాల్గొన్న మేయర్ దంపతులు.. అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం





**నల్లగొండ, జులై 29 (అన్వేషణ నేత్రం ప్రతినిధి):**


గురుపౌర్ణిమ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని శివాజీ నగర్, ముషంపల్లి రోడ్డులోని సాయిబాబా దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆమె,గురువుల ఆశీస్సులు సమాజ అభ్యున్నతికి మార్గదర్శం,సర్వ మానవాళికి అమూల్యమైన జ్ఞాన సంపదను అందించిన మహర్షి అని కొనియాడారు.అనంతరం మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి దంపతులు కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యామ కవితా దయాకర్, మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి, బచ్చలకూరి హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన గురుపౌర్ణిమ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు.

# గురుపౌర్ణిమ వేడుకల్లో మేయర్ దంపతులు.. అన్నదాన కార్యక్రమం ప్రారంభం



**నల్లగొండ, జులై 29(అన్వేషనేత్రం ప్రతినిధి ):**

గురుపౌర్ణిమ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని సాయి నగర్ కాలనీలో,ముషంపల్లి రోడ్డులోని సాయిబాబా దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువుల ఆశీస్సులు సమాజ అభ్యున్నతికి మార్గదర్శకమని, సర్వ మానవాళికి అమూల్యమైన జ్ఞాన సంపదను అందించిన మహర్షి వ్యాసుడి జయంతిని పురస్కరించుకుని గురుపౌర్ణిమను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు మేయర్ పేర్కొన్నారు. అనంతరం మేయర్ బుర్రి చైతన్య-శ్రీనివాసరెడ్డి, దంపతులు కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు స్వర్ణ దామోదర్‌రెడ్డి,సాయిబాబా మందిర బుర్రి భూపతిరెడ్డి చైర్మన్,గౌర్రె సుదర్శన్‌రెడ్డి వైస్ చైర్మన్,సిరిగిరి శ్రీనివాస్‌రెడ్డి కార్యనిర్వహణ అధ్యక్షుడు,యర్రబెల్లి కోఠిరెడ్డి ప్రధాన కార్యదర్శి,జాలిపర్తి నాగేశ్వరరావు,గుండగోని పరమేష్, మాదగోని రాములు సంయుక్త కార్యదర్శులు,చందా జగదీశ్వర్ నిర్వహణ కార్యదర్శి, బుర్రి వెంకట్‌రెడ్డి కోశాధికారి, కట్టా దశరథరెడ్డి,మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు. వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన గురుపౌర్ణిమ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు.




# గంధంవారిగూడెం ఆశ్రమంలో మాణిక్యేశ్వరి మాత పుట్టినరోజు వేడుకలు ఘనంగా





**నల్లగొండ, జులై 29 (అన్వేషణేత్రం ప్రతినిధి):**

గంధంవారిగూడెం ఆశ్రమంలో ఓంకార స్వరూపిణి శ్రీశ్రీశ్రీ జగద్గురు బాలయోగిని మాణిక్యేశ్వరి మాత పుట్టినరోజు వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, ముఖ్య అతిథిగా నల్లగొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో) అశోక్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆశ్రమ ప్రధాన కార్యదర్శి దేశ గంగాధర్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాతగారి దివ్య పాదుకలకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దత్తాత్రేయ స్వరూపిణిగా భక్తులు కొలిచే శ్రీశ్రీశ్రీ జగద్గురు బాలయోగిని మాణిక్యేశ్వరి మాత జీవితం, తపస్సు, ఆధ్యాత్మిక సేవలు భక్తులకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కమలాకర్ రావు, జగ్జీవన్ రెడ్డి, నాగిరెడ్డి, విశాల్, వెంకట్ రాములు, రాజు, విద్యాసాగర్, కంది సూర్యనారాయణ, గోవర్ధన్, చింత ముత్యాలరావు తదితరులు హాజరయ్యారు. అలాగే ఆశ్రమ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దేశ గంగాధర్ స్వామి మాట్లాడుతూ, మాణిక్యేశ్వరి మాత దివ్య ఆశీస్సులు అందరికీ లభించాలని, ఆధ్యాత్మిక మార్గంలో భక్తులకు శాంతి, సద్బుద్ధి కలగాలని ఆకాంక్షించారు.





ఈరోజు జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో నిర్వహించినటువంటి గ్రీవెన్స్ లో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు శ్రీ బాకీ నరసింహ గారి ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లను అన్ని ఎన్నికలలో అమలు పరచాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ అంకురీ నర్సింహ గారు మాట్లాడుతూ ఏవిధంగా అయితే ఉద్యోగ, విద్యార్థులకు ఇచ్చేటట్లుగా అన్ని ఎన్నికలలో 15 శాతం రిజర్వేషన్లను ఎస్సీ జనాభా ప్రాతిపదికన వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ గారి ద్వారా డిమాండ్ చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఇంచార్జీ వీరెల్లి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి,సీనియర్ నాయకులు చింత ముత్యాల రావు, మాజీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు పేరిక మునికుమార్, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి చినేని జాని, బలరాం దాసరి ఈశ్వర్,ఉబ్బపల్లి నాగరాజు,చింతపల్లి వెంకన్న, చిత్రం ఉదయ్, గునుగుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.





ఈరోజు అనగా 29/07/2026 న మహబూబాద్ జిల్లా మహబూబాబాద్ కాంసెన్సీ నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసం లక్ష్మరెడ్డి గారు అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (తొర్రూర్ మాజీ సర్పంచ్లు) శ్రీ పెదగాని సోమన్న గారు మరియు చాపల బాపు రెడ్డి గారు వారి వెంట మాజీ ఎంపీటీసీ జక్క మహబూబ్ రెడ్డి గారు, మాజీ సర్పంచ్ గడీల సాయిలు, గారు,వెన్నం సోమిరెడ్డి గారు, సురేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి గారు మరియు జగన్ గారు తదితరులు నివాళులర్పించడం జరిగింది




గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః
గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః
అజ్ఞానమనే చీకటిని పారద్రోలి..
జ్ఞానజ్యోతితో వెలుగులు నింపే సమస్త గురువులందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు..
నేనావత్ దేవరన్ నాయక్
యువ నాయకులు దేవరకొండ




గురువే జ్ఞానానికి మార్గదర్శి...
గురువే జీవితానికి వెలుగుదారి...
అజ్ఞానాంధకారాన్ని తొలగించి,జ్ఞానజ్యోతిని వెలిగించే ప్రతి గురువుకు గురు పూర్ణిమ శుభాకాంక్షలు తెలుపుతూ...
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి..
తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్..

# ప్రభుత్వ గడువు ముగిసేలోపు, ఓటును నమోదు చేసుకోవడం ప్రతి ఓటరు బాధ్యత -- డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**హనుమకొండ జిల్లా, వడ్డపల్లి, జూలై 29:**

పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, ఓటును నమోదు చేసుకోవడం ప్రతి ఓటరు బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.పశ్చిమ వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, 60 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ రామకృష్ణ 60 వ డివిజన్‌లోని పలు బూత్‌లను సందర్శించి, ఎన్నికల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బూత్ లెవల్ ఏజెంట్లకు సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, ఓటరు నమోదు ప్రక్రియలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో ఉన్న తప్పులను సరిచేయడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, డూప్లికేట్ నమోదుల ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయడం, అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేలా అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ నాగరాజు గారు, డివిజన్ అధ్యక్షులు పున్నం గారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక








# వైభవ్ సూర్యవంశీపై వీవీఎస్ లక్ష్మణ్ ప్రశంసలు

జింబాబ్వేతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 49 బంతుల్లో 81 పరుగులు చేసి జట్టు ఘనవిజయంలో కీలక పాత్ర పోషించాడు. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను భారత్ గెలుచుకోవడంలో ప్రధాన పాత్ర పోషించిన వైభవ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్?తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను కూడా కైవసం చేసుకున్నాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం భారత తాత్కాలిక ప్రధాన కోచ్ వివిఎస్ లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేవలం 15 సంవత్సరాల వయస్సులోనే వైభవ్ చూపుతున్న ఆత్మవిశ్వాసం, పరిణతి అద్భుతమని కొనియాడిన లక్ష్మణ్, భవిష్యత్తులో అతను మరింత ఎదగడానికి ఓ కీలకమైన సలహా ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీలోని ప్రతిభను బీసీసీఐ రెండున్నర సంవత్సరాల క్రితమే గుర్తించిందని లక్ష్మణ్ వెల్లడించారు. 2024 అండర్-19 ప్రపంచ కప్‌కు ముందు విజయవాడలో జరిగిన క్వాడ్రాంగ్యులర్ సిరీస్‌లో ఇండియా-బి తరపున వైభవ్ అత్యధిక పరుగులు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. అప్పటి నుంచే అతనికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్యాంపుల్లో శిక్షణ ఇస్తూ, అండర్-19 ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచేలా తీర్చిదిద్దామని తెలిపారు. వైభవ్ ఒక ఆటగాడిగానే కాకుండా వ్యక్తిగతంగా ఎలాంటి ఆలోచనా ధోరణి కలిగి ఉంటాడో మేనేజ్‌మెంట్‌కు పూర్తిగా తెలుసని లక్ష్మణ్ చెప్పారు. గత ఆరు నెలల కాలంలో వైభవ్ వ్యక్తిగతంగా ఎదిగిన తీరు, ఆటపై అతనికి ఉన్న అవగాహన, మెచ్యూరిటీ లెవల్స్ ఆకాశాన్ని తాకాయని లక్ష్మణ్ ప్రశంసించారు. అందుకే అంతర్జాతీయ స్థాయిలో పెద్ద పెద్ద బౌలర్లను ఎదుర్కొంటూ ఒత్తిడి సమయాల్లోనూ రాణించగలుగుతున్నాడని చెప్పారు. అయితే వైభవ్ ఇంకా చాలా మెరుగుపడాల్సిన ఏకైక ప్రధాన అంశం అతని ఓవరాల్ ఫిట్‌నెస్ అని లక్ష్మణ్ స్పష్టం చేశారు. అతను ఇంకా 15 ఏళ్ల చిన్న కుర్రాడేనని, రాబోయే రోజుల్లో తన ఫిట్‌నెస్ స్థాయిలను పెంచుకుంటే క్రికెట్ ప్రపంచంలో తిరుగులేని ప్లేయర్‌గా మారతాడని లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు.ఆటలోని ప్రతి విభాగంలోనూ తానను తాను మెరుగుపరుచుకోవాలనే తపన వైభవ్‌లో స్పష్టంగా కనిపిస్తుందని కోచ్ లక్ష్మణ్ కొనియాడారు. మూడో టీ20 మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో దెబ్బ తగిలి గాయపడినప్పటికీ, మైదానాన్ని వదిలి వెళ్లకుండా జట్టు కోసం ఫీల్డింగ్ కొనసాగించాలని వైభవ్ భావించాడని తెలిపారు. కానీ జట్టు ఫిజియో వచ్చి బలవంతంగా అతనిని బయటకు తీసుకువెళ్లారని చెప్పారు. చిన్న వయసులోనే జట్టు విజయం కోసం అతను చూపించిన ఈ అంకితభావం, పట్టుదల నిజంగా అభినందనీయమని లక్ష్మణ్ ప్రశంసించారు.


# సరికొత్త ఓపెనర్స్‌తో బరిలోకి టీమిండియా..?

భారత క్రికెట్ వర్గాల్లో పదిహేనేళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరు ఇప్పుడు మారుమోగుతోంది. జింబాబ్వే టూర్‌లో అదరగొట్టిన ఈ టీనేజ్ సెన్సేషన్‌ను 2027 వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మతో కలిసి ఓపెనర్‌గా బరిలోకి దించాలని మాజీ దిగ్గజం ఫరూఖ్ ఇంజనీర్ సంచలన సూచన చేశారు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెంటనే ఈ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేయడం ఆసక్తికరంగా మారింది.వన్డే ప్రపంచకప్ 2027 టార్గెట్‌గా టీమిండియా సన్నాహాలు మొదలుపెట్టాల్సిన సమయం వచ్చేసింది. ఈ నేపథ్యంలో ఫరూఖ్ ఇంజనీర్ చేసిన వ్యాఖ్యలు జాతీయ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం భారత వన్డే జట్టులో రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనర్లుగా ఇన్నింగ్స్ ఆరంభిస్తున్నారు. అయితే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ వ్యూహాన్ని మార్చాలని ఆయన సూచించారు. గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్న మాట వాస్తవమే అయినా.. అతడిని నాలుగో స్థానంలో ఆడిస్తే జట్టుకు మరింత మేలు జరుగుతుందన్నది ఫరూఖ్ అభిప్రాయం. గిల్ గాల్లోకి లేపి భారీ షాట్లు ఆడే రకం కాదు.. అతడో పక్కా క్లాస్ ప్లేయర్ కాబట్టి అతనికి మిడిలార్డర్ బాధ్యతలు అప్పగించాలన్నారు.అదే జరిగితే కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి వైభవ్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉంటుంది. మైదానంలో ఈ లెఫ్ట్-రైట్ కాంబినేషన్ అద్భుతంగా వర్కవుట్ అవుతుందని ఆయన విశ్లేషించారు. వైభవ్ లాంటి దూకుడున్న ఆటగాడు పవర్‌ప్లేలో ఫీల్డింగ్ గ్యాప్స్ సునాయాసంగా కనుక్కుని బౌండరీలు బాదగలడు. అతడు ఆరంభంలోనే వేగంగా పరుగులు రాబడితే.. మిగతా బ్యాటర్లు కుదురుకుని భారీ లక్ష్యాలను నిర్దేశించడానికి పుష్కలంగా సమయం దొరుకుతుంది.ఫరూఖ్ సూచించిన కొత్త బ్యాటింగ్ లైనప్ ప్రకారం.. రోహిత్, సూర్యవంశీ ఓపెనింగ్ చేస్తే.. పరుగుల యంత్రం విరాట్ కోహ్లి తనకిష్టమైన మూడో స్థానంలోనే వస్తాడు. ఆ తర్వాత నాలుగో నంబర్‌లో శుభ్‌మన్ గిల్ వస్తే టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ అత్యంత పటిష్టంగా మారుతుంది. పటిష్టమైన బేస్ ఏర్పడ్డాక మిడిలార్డర్‌లో గిల్ లాంటి సాంకేతిక నైపుణ్యం ఉన్న బ్యాటర్ ఉంటే జట్టుకు తిరుగుండదని ఫరూఖ్ అంచనా వేస్తున్నారు.ఇటీవలే జింబాబ్వేతో ముగిసిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో వైభవ్ ఏ స్థాయిలో చెలరేగాడో అందరం చూశాం. రెండు అద్భుతమైన హాఫ్ సెంచరీలు సాధించి మొత్తం 151 పరుగులు ఖాతాలో వేసుకున్నాడు.

# వెయిట్‌లిఫ్టర్ జ్ఞానేశ్వరి యాదవ్‌కు రజతం

కామన్వెల్త్ గేమ్స్?లో భారత్? ఖాతాలో ఐదో పతకం చేసింది. వెయిట్?లిఫ్టర్ జ్ఞానేశ్వరి యాదవ్? సిల్వర్ మెడల్ సాధించింది. సోమవారం జరిగిన మహిళల 53 కేజీల విభాగం వెయిట్?లిఫ్టింగ్?లో రెండో స్థానంలో నిలిచిన జ్ఞానేశ్వరికి రజతం దక్కింది. ఈ పోటీలో తొలి స్థానంలో నిలిచిన ఒనోమి ఒమోలోల (నైజీరియా) గోల్డ్ ముద్దాడగా, రెబెక (కెనడా)కు కాంస్యం దక్కింది. ఈ పోటీలో జ్ఞానేశ్వరీ అద్భుత పోరాట పటిమ కనబర్చింది. అయితే కేవలం 7 పాయింట్ల తేడాతో ఆమె స్వర్ణం మిస్ అయ్యింది. స్నాచ్?లో తొలి రెండు ప్రయత్నాల్లో 82, 85 కేజీల బరువు ఎత్తిని యాదవ్ మూడో ప్రయత్నంలో సక్సెస్?ఫుల్?గా 88 కేజీలు ఎత్తింది. ఇక క్లీన్ అండ్ జెర్క్?లో తొలి రెండుసార్లు 103, 105 కేజీలు ఎత్తగా, చివరి ప్రయత్నంలో 111 కేజీలు బరువుతో సత్తా చాటింది. దీంతో మొత్తం 199 కేజీలతో జ్ఞానేశ్వరి రెండో స్థానంలో నిలిచింది. ఇదే పోటీలో నైజీరియా వెయిట్ లిఫ్టర్ ఒనమి ఒనోమోల స్నాచ్?లో ఏకంగా 93 కేజీలు ఎత్తింది. ఇక ఇక క్లీన్ అండ్ జెర్క్?లోనూ సత్తా చాటుతూ 113 కేజీలు ఎత్తింది.

అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక








# త్వరలోనే రాకా షూటింగ్‌లోకి అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్,స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక పాన్-ఇండియా చిత్రం రాకా పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కొత్త షూటింగ్ షెడ్యూల్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం, చిత్రబృందం త్వరలో ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్‌లో అల్లు అర్జున్ ఇంట్రడక్షన్ సీన్ చిత్రీకరించనుంది. ఈ సీన్‌ను సినిమాకే హైలైట్‌గా నిలిచేలా అత్యంత భారీ స్థాయిలో ఎ÷-లాన్ చేసినట్లు తెలుస్తోంది.ఈ ఎపిసోడ్ కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించినట్లు సమాచారం.



# ఆదర్శకుటుంబంలో చిట్టిబాబు గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్నచిత్రం 'ఆదర్శ కుటుంబం' వెంకీ 77వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను గాంధీ జయంతి సందర్భంగా, అక్టోబర్ 2వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. ప్రతి కుటుంబం గుర్తుపెట్టుకోవాల్సిన తేదీ.. అక్టోబర్ 2న ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి..అంటూ మేకర్స్ హైప్ పెంచేస్తున్నారు. తాజాగా ప్రమోషన్స్‌లో భాగంగా వెంకీ పోషిస్తున్న చిట్టిబాబు పాత్ర గ్లింప్స్‌ను షేర్ చేశారు. కిచెన్‌లో ఏసీనా.. నాన్న నువ్వు వంట చేసేటప్పుడు హ్యాపీగా ఏసీ వేసుకుని చేసుకోవచ్చు. అవును నేను మ్యాన్ ఆఫ్ ది హౌస్. వాషింగ్ మెషిన్ కూడా ఉంది.. నీకు పని బాగా తగ్గిపోయినట్టేనని శ్రీనిధి శెట్టి అంటున్న డైలాగ్స్‌తో షురూ అయింది గ్లింప్స్. చిట్టిగారు అని రఘుబాబు అంటుంటే అస్తమానం తలతిప్పకండి బుజ్జిగారు మెడ పట్టేస్తుంది.. నాకు ఎవరేం పని చేసినా నచ్చదు. అందుకే అన్నీ నేనే చూసుకుంటానంటున్నాడు వెంకీ.. ఆదర్శ కుటుంబం అంటూ నారా రోహిత్ డైలాగ్స్‌తో ఎండ్ అయింది గ్లింప్స్. మొత్తానికి చిట్టిబాబుగా వెంకీ అండ్ ఫ్యామిలీ పక్కా వినోదాన్నిఅందించబోతుందని తాజా గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రంలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న మొదటి ఫుల్ లెంగ్త్ సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.



# అఖిల్ వ్యక్తిగత జీవితంపై ట్రోలింగ్

అక్కినేని హీరో అఖిల్ అక్కినేని తన వ్యక్తిగత జీవితంపై వచ్చిన ట్రోలింగ్‌కు తొలిసారి ఘాటుగా స్పందించారు. గతేడాది తన ప్రేయసి జైనబ్‌ని వివాహం చేసుకున్న తర్వాత సోషల్ మీడియాలో ఆమె వయసు, మతంపై వచ్చిన విమర్శలను తాము ఏమాత్రం పట్టించుకోలేదని స్పష్టం చేశారు. ప్రేమ, పరస్పర అవగాహన, ఒకరిపై ఒకరికి ఉన్న నమ్మకమే తమ బంధానికి అసలైన బలమని చెప్పారు. 'లెనిన్' సినిమాతో కెరీర్‌లోనే అతిపెద్ద విజయాన్ని అందుకున్న అఖిల్, ఓ తాజా పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. పెళ్లి తర్వాత సోషల్ మీడియాలో వచ్చిన నెగెటివ్ కామెంట్స్ గురించి అడగగా.. అలాంటి విషయాలకు తాము అసలు ప్రాధాన్యం ఇవ్వలేదని తెలిపారు. కొన్ని రోజుల పాటు సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్ గురించి ఆలోచించాలా? లేక జీవితాంతం నాతో ఉండే వ్యక్తితో సంతోషంగా జీవించడం గురించి ఆలోచించాలా? నాకు రెండోది ముఖ్యమైంది. అందుకే ట్రోలింగ్‌ను ఎప్పుడూ సీరియస్‌గా తీసుకోలేదని అఖిల్ అన్నారు.పెళ్లికి ముందే తమ జీవితంలో ఇలాంటి విమర్శలు వస్తాయని జైనబ్‌కు చెప్పినట్లు అఖిల్ వెల్లడించారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434